ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

❖ జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

❖ ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశంలో కీలక ఆదేశాలు

దశ, భద్రాద్రి కొత్తగూడెం: ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలోని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఇంటర్‌మీడియట్ పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో మంగళవారం రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ రావు అధ్యక్షతన జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం నుండి జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్‌మీడియట్ వార్షిక పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 25, నుండి మార్చి 18, వరకు ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రథమ ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 18,685 మంది విద్యార్థులు హాజరుకానుండగా 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు నిరంతర విద్యుత్ సరఫరా వైద్య సదుపాయాలు సీసీటీవీ పర్యవేక్షణ ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

ప్రశ్నాపత్రాల రవాణా భద్రపరిచే ప్రక్రియలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు కల్పించినట్లు తెలిపారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన సదుపాయాల కల్పన కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

సాధారణ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడనున్నాయని చెప్పారు. జిల్లాలో 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు నమోదు కాగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణలో ప్రశ్నాపత్రాల భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు, చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయం, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విధుల్లో పాల్గొనే అధికారులు తప్పనిసరిగా తమ ఐడీ కార్డులు ధరించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సిబ్బందికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో కి ఫోన్ లు మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు తీసుకు వెళ్లకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇంటర్ పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మీడేట్ అధికారి వెంకటేశ్వర్లు, వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డి పి ఓ సుధీర్, కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత, రవాణా శాఖ అధికారి, టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచనరాణి, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దుర్భసలాడి,దాడికి పాల్పడి పాపా చావుకి కారణం అయినా వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

❖ రజక విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్

దశ,తుంగతుర్తి: నాగర్ కర్నూలు జిల్లా , కుమ్మెర గ్రామంలో జరిగిన విషాదం పై , 2 నెలల పాపా చావుకి కారణమైన వారిపై , కులం పేరుతో దుర్భాషలాడిన వారిపై ప్రభుత్వం ఎలాంటి పక్షపాతం లేకుండా, విచారణ చేప్పట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని రజక విద్యార్థి సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి మడి పెద్ది శ్రీకాంత్ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకర్ల సమావేశాల్లో మాట్లాడుతూ... బాధితులకు ప్రభుత్వం ఆదుకొని , వారి వైద్యానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలనీ. ఇలాంటి సంఘటనలు మళ్లి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ, లేదంటే తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ , స్ఫూర్తి తో , అహంకారంతో వీర్రవీగే కుల గజ్జితో సమాజంలో , విషాద సంఘటనలు సృష్టించే వారికీ తగిన గుణపాఠం చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

మెపా వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్ కు మాతృ వియోగం

❖ తాళ్ల సుగుణ కు మెపా నివాళి

❖ తాళ్ళ రవీందర్ ముదిరాజ్ ఆపదలో ఆదుకునే వాడు

❖ మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్

దశ, వరంగల్: ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మెపా వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవీందర్ ముదిరాజ్ మాతృమూర్తి తాళ్ల సుగుణ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వారి స్వగ్రామం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం చంద్రయ్య పల్లి లో మృతి చెందారు. ఈ సందర్భంగా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(మెపా) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ మరియు వివిధ జిల్లాల కమిటీల బాధ్యులు సుగుణకు నివాళులర్పించారు ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ .. రవీందర్ తల్లి మరణం బాధాకరమని అన్నారు. రవీందర్ కుటుంబానికి మెపా అండగా ఉంటుందని తెలిపారు.ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ సహకారం అందించే రవీందర్ కుటుంబానికి ఇలాంటి బాధాకరమైన పరిస్థితి రావడం శోచనీయమన్నారు.నివాళులర్పించిన వారిలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్.వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్.నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్, పాండవుల రామకృష్ణ, పాండవుల రామకృష్ణ.దండు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

❖ మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.

దశ, సూర్యాపేట ప్రతినిధి : మున్సిపాలిటిలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా అని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం శ్రీ వేదాంత భజన మందిరంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో 39వ వార్డు కౌన్సిలర్ దంతాల సాయి ప్రియ సందీప్, 23 వ వార్డు కౌన్సిలర్ వల్దాస్ లక్ష్మిశ్రీనుతో పాటు వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 24వ వార్షికోత్సవం సందర్భంగా ఈ దేవాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం ప్రధాన అర్చకులు సింగరాచార్యులు మాట్లాడుతూ 24వ వార్షికోత్సవం సందర్భంగా విచ్చేసిన అతిధులకు శేష వస్త్రాలతో చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు. అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, సామ అశోక్, సుమన్, అర్చకులు రాఘవాచార్యులు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజ్, ధనంజయ, రవి, వీరవెల్లి రామ్మూర్తి, బజ్జూరి శ్రీనివాస్, శీల శంకర్, సత్యనారాయణ, వెంపటి నరేష్, రాచర్ల ప్రేమ్ లత, నకిరేకంటి హేమలత, గోదాదేవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ విజయాలు జిల్లాకు గర్వకారణం

❖ జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

దశ, భద్రాద్రి కొత్తగూడెం: రాష్ట్ర యువజన సర్వీసులు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు సాధించిన విజయాలు జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీలలో జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు వివిధ క్రీడా విభాగాలలో ప్రతిభ కనబరచి మొత్తం 54 పతకాలు సాధించడం విశేషమని అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఐడీఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పతక విజేతలను అభినందించి వారి కృషిని ప్రశంసించారు. క్రీడాకారులు సాధించిన 15 బంగారు, 19 వెండి, 20 కాంస్య పతకాలు జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని తెలిపారు. ముఖ్యంగా అథ్లెటిక్స్ విభాగంలోనే 31 పతకాలు సాధించడం జిల్లాలో క్రీడా అభివృద్ధి దిశగా సానుకూల పరిణామమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన యువ క్రీడాకారులు కూడా సమానంగా ప్రతిభ చాటుకోవడం అభినందనీయమని క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు జట్టు భావన పెంపొందుతాయని కలెక్టర్ అన్నారు. క్రీడలు విద్యతో పాటు సమాన ప్రాధాన్యత పొందాలని పాఠశాల స్థాయిలోనే ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. క్రీడాకారుల విజయాలలో కోచ్‌లు శిక్షకులు పాఠశాలల ప్రిన్సిపాళ్లు వ్యాయామ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారుల సహకారం ప్రశంసనీయమని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా జిల్లా క్రీడాకారులు రాణించేలా అవసరమైన శిక్షణ మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి యం.పరంధామ రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, కొమరారం వెంకటనారాయణ(ఏఎస్ఓ, ట్రైబల్ వెల్ఫేర్), బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, టైక్వాండో సెక్రటరీ రమేష్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటరామిరెడ్డి, మంజిలాల్(పీడీ), నాగలక్ష్మి (పీడీ), చైతన్య(పీడీ), వాసు, నాగేందర్, నాగరాజు, మాలికార్జున్, గిరిప్రసాద్, కావేటి రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పగడ్బంది నిషేధాజ్ఞలు



దశ, నడిగూడెం : ఈనెల 25 నుండి మార్చి18 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ,ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్న ట్టు స్థానిక మండల ఎస్ ఐ అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణలో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మండలం లో రెండు ఇంటర్ మీడియోట్ పరీక్ష కేంద్రాల వద్ద ఈనెల 25 నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు కొనసాగనున్న వేళల్లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఏపీ మంత్రి సుభాష్ దిష్టిబొమ్మ దగ్ధం

❖ కేసీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన రవి గౌడ్

దశ రాజన్న సిరిసిల్ల: ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద మంత్రి సుభాష్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి, పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహానేతపై విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు.తెలంగాణను ద్రోహించిన పార్టీలకు ప్రజలు ఇప్పటికే తగిన తీర్పు ఇచ్చారని, రాష్ట్ర గౌరవాన్ని అవమానించే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. కేసీఆర్ గురించి మాట్లాడే ముందు తన రాజకీయ స్థాయి తెలుసుకోవాలని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మంత్రి సుభాష్‌ను డిమాండ్ చేశారు.లేకపోతే తెలంగాణ ఉద్యమకారుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేస్తూ, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రతి ప్రయత్నానికి తగిన సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, రాకేష్ నాయక్, సాయికుమార్, రాకేష్ నాయక్, అభిరామ్, మహేష్, ఎండి అజ్జు, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆర్టీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

❖ ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్

దశ, సూర్యాపేట ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికుల ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర చీప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుడిగ మల్లయ్య, ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుంకర శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు హైదరాబాదులో జరిగే చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వందలాదిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు ఆర్టీసీ కార్మికులను పట్టించుకోవడం లేదని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తే దానిని మేము సక్సెస్ చేశామని అన్నారు. మా ఆర్టీసీ కార్మికుల బాధలను ప్రభుత్వానికి తెలియజేయడానికి తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు ఈరోజు లక్షలాదిమందిగా తరలివస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సంతకంతోనే మీ జీవితాల్ని మారుస్తామని చెప్పి ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనం ఇస్తామని, ఆర్టీసీలో కాంట్రాక్టు పద్ధతి ఉండదని, 2017 పే స్కేల్, 2021 పే స్కేల్ ఇస్తామని, ఆర్టీసీ కార్మికులు ఎవరైనా చనిపోతే వాళ్ల పిల్లలకు జాబులు ఇస్తామని ఇచ్చారు కానీ వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలి కానీ ఇందులో ఏ హామీ కూడా అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సారధ్య కమిటీ రాష్ట్ర కార్యదర్శి బెల్లి నరసయ్య యాదవ్, నల్గొండ రీసన్ కార్యదర్శి ఎస్ ఎస్ గౌడ్, ఎస్ భవాని, ఎం లక్ష్మయ్య, జి ఏకాంబరం, రమేష్, సాగర్, రేణుక, శ్రీనివాస్, ఉమాదేవి, లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by B.KALPANA and Printed at Kalpana Publications , Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505, and Published at Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505. Editor: B.KALPANA. PRGI.No.TGTEL/25/A4195. Cell 9848288850, namasteshekar@gmail.com